తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association

# ఓ దేవేశ్వరా
# O Deveswaraa

*Manju Kondapi*

సాయి దేవా నిన్నే నమ్మి నా నయ్యా
కరుణ నన్ను చూచి కాపాడ వయ్యా

కష్టాల కోర్వలేని దీనుడ నయ్యా నేను
దుఖాలను తరిమి కొట్టే దేముడ వయ్యా నీవు
అంతులేని ఆశలతో అలమటిస్తూ నేను
కోర్కెలు తీర్చి వూరడించే కామధేనువై నీవు

నీ కరుణా కటాక్షాన్ని కాంక్షిస్తూ నేను
అడుగడుగునా నాకు సాక్షాత్కరిస్తూ నీవు
నీ జ్ఞాన భిక్ష కోసమై వువ్విల్లూరుతూ నేను
మోక్ష మార్గానికి త్రోవ చూపుతూ నీవు

నీ చెంతకు చేరాలని ఆరాట పడుతూ నేను
నా సేద తీర్చి ఓదార్చే పరమ పురుషుడవు నీవు
వర్తమానమే శాశ్వత మనే మూర్ఖత్వంలో నేను
మా అజ్ఞాన చీకట్లు పారద్రోలే పరంజ్యోతిగా నీవు

మిడి మిడి జ్ఞానంతో మిడిసిపడుతూ నేను
సమస్త జగతికి విశ్వేశ్వరుడవై నీవు
పాప భీతి ప్రపంచంలో తడపడుతూ నేను
దురిత కర్మలను తొలగించే సర్వేశ్వరుడువై నీవు

నాలోనే అలరిన అంతర్యామికి ఈ

కవితా కుసుమాన్ని సమర్పిస్తూ నేను
నా భక్తి కి ముగ్ధుడవై అరమోడ్పు కన్నులతో
నాపై అనంత ప్రేమామృతాన్ని వర్షిస్తూ నీవు

Post your comments on this article